ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మంచిర్యాల
జిల్లా వార్తలు
3
శనివారం 17 ఫిబ్రవరి 2024



జిల్లా కేంద్రంలో ఉధృతంగా ప్రవహిస్తున్న రాళ్లవాగు(ఫైల్)

ఇళ్లలోకి వరద నీరు..

కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం నిర్మాణం అనం తరం రెండేళ్లుగా మంచిర్యాల పట్టణంలోని పలు కాలనీల్లోకి వరద నీరు చేరుతోంది. 2022 జూలై 13న కుండపోతగా వర్షం కురవడంతో ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని వాగులు పొంగి పొర్లి గోదావరికి వరద పోటెత్తింది. ఈ కారణంగా వాగుల్లో నీరు ఎదురెక్కి నివాస గృహాల్లోకి చేరింది. అర్థరాత్రి ఒక్కసారిగా వర దలు రావడంతో ప్రజలు తేరుకొనేలోపే కాలనీలు నీట మునిగాయి. భారీ వరదల కారణంగా ఏడెనిమిది కాల నీలు 48 గంటల పాటు నీటి లోనే మగ్గాయి. తిరిగి ఈ ఏడాది జూలైలో కురిసిన వర్షాలకు మళ్లీ ఆ యా కాలనీలు నీట మునిగాయి. దీంతో ముందస్తుగా ప్రజ లు ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి.



వరదలకు రాంనగర్‌లో నీట మునిగిన ఇళ్లు(ఫైల్)

ముంపు ముప్పు తప్పేనా?

- కరకట్టలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావన
- మంత్రి హామీతో చిగురిస్తున్న ఆశలు
- గతంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసిన నీటిపారుదలశాఖ
- ప్రభుత్వం ఆమోదిస్తే సమస్యకు పరిష్కారం

మంచిర్యాల, ఫిబ్రవరి 16 (ఆంధ్రజ్యోతి): గోదావరి వరద ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు కట్టాలనే ప్రతిపాదన మళ్లీ తెరపైకి వచ్చింది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు కరకట్టల నిర్మాణం ఆవశ్యకతను ప్రస్తావిం చడంతో ముంపు బాధితుల్లో హర్షాధిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే మంచిర్యాల పట్టణ ప్రజలకు ముంపు భయం పట్టుకుంటుంది. వరుసగా రెండు సంవత్సరాల పాటు వరద తాకిడికి పట్టణం అత లాకుతలం కావడమే ప్రజల భయానికి కారణం అవుతోంది.

బ్యాక్ వాటర్ కారణంగా..

రెండేళ్లుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు బ్యాక్ వాటర్ కారణంగా పాత మంచిర్యాల, రెడ్డి కాలనీ, ఎల్ఐసీ కాలనీ, రాంనగర్, ఎన్టీఆర్ నగర్, బైపాస్ రోడ్డు, ఆదిత్య ఎన్‌క్లేవ్‌లో పెద్ద మొత్తంలో ఇళ్లు మొదటి అంతస్థు వరకు నీట మునిగాయి. అలాగే తోళ్లవాగు నీరు కూడా నివాస గృహాల దరిదాపుల్లోకి చేరింది. దీంతో నీటి పారుదల శాఖ అధికారులు గత సంవత్సరం ఆగస్టు 22, 23 తేదీలలో సర్వే జరిపి నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు.

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో పుట్టిన రాళ్లవాగు అటవీ ప్రాంతం గుండా ప్రవహించి జిల్లా కేంద్రానికి చేరుకుంటుంది. స్థానిక ఆర్ఆర్‌నగర్, కార్మెల్ హైస్కూల్, గౌతమీనగర్, రెడ్డి కాలనీ, పాత మంచిర్యాల, రాంనగర్, ఎన్టీఆర్ కాలనీల మీదుగా ప్రవహించి గోదావరిలో కలుస్తుంది. గత జూలైలో కురిసిన వర్షాల కారణంగా రాళ్లవాగులో 139.20 మీటర్ల ఎత్తున నీరు ప్రవహించి నట్లు అధికారులు గుర్తించారు. పాత మంచిర్యాల వంతెన వద్ద 48006. 35 క్యూసెక్కుల నీరు వాగు గుండా వెళ్లిపోయినట్లు అంచనాకు వచ్చారు. అలాగే తోళ్లవాగుకు పై ఉన్న చింతల చెరువు నుంచి వరద తాకిడి పెరగడంతో నివాస గృహాల్లోకి నీరు చేరింది.


ప్రతిపాదనలు తయారు చేసినా..

పట్టణంలోని రాళ్లవాగుకు కరకట్టల నిర్మాణం చేపట్టడం ద్వారా వరదను నివారించాలనే అభిప్రాయానికి నీటిపారుదల శాఖ అధికారులు వచ్చారు. పట్టణంలోని కార్మెల్ స్కూల్ బ్రిడ్జి నుంచి 5.7 కిలోమీటర్ల పొడ వున 140 మీటర్ల ఎత్తుతో ఇరువైపులా కరకట్టలు నిర్మించాలని, అలాగే గోదావరి నది ఎడమవైపు ఒడ్డున రాళ్లవాగు కలిచే చోటు నుంచి రైల్వే వంతెన వరకు 2 కిలోమీటర్ల పొడవున కూడా కరకట్ట నిర్మాణం చేపట్టవలసి ఉంటుందని గత సంవత్సరం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందు కోసం ప్రస్తుతం ఉన్న రేట్ల ప్రకారం సుమారు రూ. 234 కోట్ల 86 లక్షల 33 వేలు ఖర్చవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో కరకట్టల నిర్మాణానికి అవసరమైన పట్టా భూముల సేకరణకు సుమారు రూ. 200 కోట్ల 86 లక్షలు వెచ్చించాల్సి రాగా, కరకట్టల నిర్మాణానికి రూ. 20 కోట్ల 21 లక్షల 31వేలు, సీఓటీ ఎక్స వేషన్, పూడిక ఖర్చు రూ. 2 కోట్ల 48 లక్షల 43 వేలు, కరకట్ట రివిట్ మెంట్‌కు రూ. 5 కోట్ల 25 లక్షల 51 వేలు, జీఎస్టీ, సీనరేజ్ చార్జీలు, డీఎంఎఫ్టీ, ఎస్ఎంఎఫ్, తదితరాలకు రూ. 6 కోట్ల 91 లక్షల 44 వేలు ఖర్చవుతుందని అంచనా వేశారు.

వాగు మధ్య నుంచి ఇరువైపులా 65 ఫీట్ల వెడల్పుతో కరకట్టలు నిర్మించాల్సి ఉన్నందున మొత్తం దాదాపు 43.28 గుంటల పట్టా భూములను సేకరించాల్సి ఉంటుంది. కాగా తోళ్లవాగులో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో పూడిక తీత పనులు చేపట్టడం ద్వారా కరకట్టలు నిర్మించాల్సిన అవసరం లేకుండానే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని అధికా రులు ప్రతిపాదించారు. దీనికి పెద్ద మొత్తంలో ఖర్చవుతుందనే ఉద్దేశ్యంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కరకట్టల నిర్మాణాన్ని రద్దు చేసింది.

ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు..

కరకట్టల నిర్మాణానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు విజ్ఞప్తి మేరకు అసెంబ్లీ సాక్షిగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కరకట్టల నిర్మాణాన్ని ప్రస్తావించారు. ఇరిగేషన్ మినిస్టర్ దృష్టికి తీసుకెళ్ల నున్నట్లు హామీ ఇచ్చారు. ముంపు బాధ తప్పించడంతో పాటు మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల్లో సింగరేణి మినరల్ డెవలప్‌మెంట్ నిధులతో స్మశాన వాటికలు నిర్మించాలని అన్నారు. దీనికి స్పందించిన మంత్రి ఎమ్మెల్యే కోరిన విధంగా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరుగున పడ్డద నుకున్న కరకట్టల నిర్మాణ అంశం మళ్లీ తెరపైకి రావడంతో మంచిర్యాల పట్టణ ముంపు బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఏసీసీ, ఫిబ్రవరి 16: మంచిర్యాల రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం వాటర్ బాటిల్లు, ప్లాస్టిక్ డబ్బాలు ఏరుకోవడానికి రైలు పట్టాలు దాటుతుండగా అదే రైలు పట్టాలపై బల్లార్షా నుంచి ఖాజీపేట వైపు వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొని మృతిచెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 43 సంవత్సరాలు ఉంటుందని, అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మా ర్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: మంచిర్యాల కూరగాయల మార్కెట్‌లో నివసిస్తున్న ముత్యాల సాగర్ కుమారుడు అభిలోకేష్ శ్వాసకోశ వ్యాధితో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం మంచిర్యాల వాసవీ క్లబ్ సభ్యులు రూ. ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడు చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో వైద్యులు ఎంజీ ఎంకు రెఫర్ చేశారు. అక్కడికి వెళ్లడానికి డబ్బులు లేకపోవడంతో విషయం తెలుసుకున్న వాసవీ క్లబ్ సభ్యులు నగదుతో పాటు అంబులెన్స్ మాట్లాడి వరంగల్‌కు పంపించారు. కార్యక్రమంలో కేశెట్టి నారాయణ, ప్రవీణ్‌కుమార్, శ్రీపతి, వంశీకృష్ణ, ప్రవీణ్, వెంకటేష్, రమేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16: పట్టణంలోని రడగంబాల బస్తీలోని గుడుంబా స్థావరంపై శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సీఐ ఇంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారం అందడంతో సయ్యద్ మూసా అనే వ్యక్తిపై దాడి చేయగా 10 లీటర్ల గుడుంబా దొరికిందన్నారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. దాడిలో ఎస్సై శారద, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్య



శ్రీవర్ధన్(ఫైల్)

ఏసీసీ, ఫిబ్రవరి 16: మంచిర్యాల పట్టణంలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకుని ఆ త్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారాం.. ఆసిఫాబాద్ జిల్లా తుమ్మిడి గూడ గ్రామ పంచాయతీలోని గోండుగూ డకు చెందిన టేకం శ్రీవర్ధన్ (17) మంచిర్యాలలోని ఇస్లాంపురలో ఓ గదిలో స్నేహితులతో కలిసి అద్దెకు ఉంటూ పట్టణంలోని మిమ్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆసిఫాబాద్ జిల్లాలోని అతని స్వస్థలానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమించాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం మంచిర్యాలలోని అద్దెకు ఉంటున్న గదిలో స్నేహితులు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి వేసుకున్నాడు. సాయం త్రం స్నేహితులు గదికి వచ్చి చూడడంతో చనిపోయిఉన్నాడు. వెంటనే శ్రీవర్ధన్ తల్లికి సమాచారం అందించారు. బంధువులు వెంటనే మంచిర్యాలకు చేరుకున్నారు. పోలీసులు మృతదేహానికి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. ప్రేమలో విఫలమైనందుకే తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నట్లు శ్రీవర్ధన్ తల్లి అంబుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్
- జడ్పీ సర్వ సభ్య సమావేశంలో సమస్యలపై అధికారుల నిలదీత



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: మంచిర్యాల జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతిని ధులు సమన్వయంతో పాటుపడాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీఓదెలు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ రాహుల్, జడ్పీసీఈవో గణపతితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎజెండా పుస్తకాన్ని ఇవ్వకుండా మీటింగ్ హాలులో కూర్చోబెట్టడాన్ని తప్పు పడుతూ సీఈవోను ప్రశ్నించారు. తమకు ప్రోటోకాల్ ప్రకారం మండల కేంద్రాల్లో సమావేశాలకు పిలవడం లేదని మహిళ జడ్పీటీసీలు నేలపై కూర్చుని నిరసన తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో తమను భాగస్వాములను చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. కన్నెపల్లి జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ మాట్లాడుతూ దుమ్ముగూడెం ప్రాజెక్టు నుంచి 10 వేల ఎకరాలకు నీరందించాల్సి ఉండగా కాలువల మరమ్మతులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జన్కాపూర్‌నుంచి కన్నెపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. గొర్రెల కోసం డీడీలు కట్టిన లబ్దిదారులకు గొర్రెలను ఇవ్వాలని లేదంటే డబ్బులు తిరిగి ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కన్నెపల్లిలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రోడ్లను 18 ఫీట్లకు పెంచాలని సూచించారు. కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. లక్షెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన బినామీ రేషన్ డీలర్లపై కొరడా, వైద్య ఆరోగ్య శాఖలో లక్ష్యాలపై అలస్యం కథనాలపై విచారించాలని కోరారు. జడ్పీసమావేశాలకు కింది స్థాయి అధికారులను పంపుతూ జిల్లా అధికారులు తప్పించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ సప్లయి శాఖలో రైసుమిల్లర్లు ధాన్యాన్ని అమ్ముకుంటూ దందాలు చేస్తున్నా వారిపై చర్యలు లేవని చెప్పారు. గత ప్రభుత్వంలో రైసుమిల్లర్లు ఎలాంటి బకాయిలు లేవని చెబుతూ ప్రస్తుతం 54 రైసుమిల్లర్లలో లక్షల రూపాయలు బకాయిలు ఉన్నట్లు చూపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదివాసీలను ఫారెస్టు అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. తలమల, కొలాంగూడ గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తూ వారికి రోడ్డు సౌకర్యం లేకుండా అటవీ అధికారులు అడ్డుకోవడం సరైంది కాదన్నారు. ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో జంతువుల సంచారం ఎక్కువగా ఉండడంతో ఆదివాసీలు ఇతర ప్రాంతాల్లో పనులు కల్పించేలా అధికా రులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్‌డీవో కిషన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్నామని, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు మాట్లాడుతూ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని తెలిపారు. కోటపల్లి ఎంపీపీ మంత్రి సురేఖ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే వసతులు కల్పించ డంతో పాటు పక్కా భవనాలను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, జడ్పీటీసీలు రుద్రబట్ల స్వర్ణలత, గంగవ్వ, రమాదేవి, శ్యామల, మేడి సునీత, ఎంపీపీ మంగ, రమాదేవి, జడ్పీ సూపరిండెంటెంట్ బాలకిషన్‌రావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారులు అప్రమత్తంగా ఉండాలి..

- నల్లాల భాగ్యలక్ష్మి, జడ్పీ చైర్‌పర్సన్

గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు అప్రమత్తంటూ ఉంటూ అభివృద్ధికి కృషి చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిఓదెలు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలకు అందించాలన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజలకు వైద్య సేవలు నిరంతరం అందించేలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. గర్భిణులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు

గాంధారి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

- పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో ఈ నెల 23,24 తేదీల్లో గాంధారి మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన గాంధారి మైసమ్మ జాతర కరపత్రాలను అదనపు కలెక్టర్ రాహుల్, ఆదివాసీ నాయకపోడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేసినేని రాజయ్య కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకువచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బార్గవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ రమేశ్, సభ్యులు రాజశేఖర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

● రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం అదనపు కలెక్టర్ రాహుల్,రెడ్‌క్రాస్‌సొసైటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డితో కలిసి సొసైటి వార్షిక సర్వసభ్యసమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటి అందిస్తున్న సేవలు అభినంద నీయమన్నారు. రక్తదాన శిబిరాలు,వైద్యశిబిరాలు ఇతర అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. సొసైటికి సంబంధించి ప్రతిపాదించిన బడ్జెట్‌ను ఆమోదించామని ఆయన వివరించారు. వివిధ సేవల నిమిత్తం ప్రణాళికాబద్ధంగా ఖర్చుచేసేందుకు చర్యలు తీసుకుంటామన తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

● ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు కేటయించిన అధికారులు, సిబ్బంది విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిబ్బంది, అధికారులు నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

దండేపల్లి, ఫిబ్రవరి 16: లింగాపూర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లకు, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం ఈనెల 22లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు మీసేవ, ఆన్‌లైన్ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచంచారు.

అధికారుల తనిఖీలు

నస్పూర్, ఫిబ్రవరి 16: నస్పూర్ పరిధిలో పని చేస్తున్న 108 అంబు లెన్స్‌లను శుక్రవారం హైదరాబాద్ నుంచి వచ్చిన 108 అంబులెన్స్ క్వాలీటి డిపార్టుమెంట్ విభాగం ఆడిట్ అధికారి కిశోర్, ఉమ్మడి జిల్లా మేనేజర్ స్వామాట్ తనిఖీలు నిర్వహించారు. అంబులెన్స్ కండిషన్‌తో పాటు అందులో ఉన్న వైద్య పరికరాలు, వివిధ యంత్రాలు, మెడిసిన్ రికార్డుల నిర్వహణ తదితర వాటిని పరిశీలించారు. ప్రతి ఆరు మాసాలకొకసారి తనిఖీలు నిర్వహిస్తారని 108 సిబ్బంది తెలిపారు. నస్పూర్ 108 ఇఎంటి సతీష్, పైలెట్ కొడప మనోహర్ సిబ్బంది ఉన్నారు.

ఉపాధిహామీపనుల పరిశీలన

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 16: మండలంలోని పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామాల్లో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో రాజేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. పనుల్లో భాగంగా నిర్మి స్తున్న రోడ్డు పనులను పరిశీలించి నాణ్యతగా పనులను చేపట్టాలని సూచించారు.వేసవిలో ఉపాధి కూలీలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఏపీవో రజియాసుల్తాన్, ఉపాధి సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఉత్పత్తి, రవాణాలో సంస్థ పనితీరు భేష్

- కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనా



సమావేశంలో పాల్గొన్న కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనా

మంచిర్యాల, ఫిబ్రవరి 16(ఆంధ్రజ్యోతి): బొగ్గు ఉత్పత్తి, రవాణాలో సింగరేణి పనితీరు బాగుం దని, సంస్థ కొత్తగా చేపట్టబోయే గనులకు సహకారం అందిస్తామని కేంద్ర బొగ్గు శాఖ కార్య దర్శి అమ్రిత్‌లాల్ మీనా అన్నారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న మూడు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించేలా చూడాలని, అనుమతులు సైతం త్వరగా ఇప్పించాలని సీఎండీ ఎన్ బలరాం విజ్ఞప్తి చేశారు. సీఎండీ విన్నపానికి మీనా స్పందిస్తూ నిబంధనలకు లోబడి సింగరేణికి సహకారం అందిస్తామని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో థర్మల్, సోలార్, జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి వంటి అంశాలపై ఆయన అభినందించారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్‌బ్రార్, డిప్యూటీ డైరెక్టర్ సంతోషి, సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణరావు(ఈ అండ్ఎం), జి వెంకటేశ్వర్‌రెడ్డి(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎన్‌వీకే శ్రీనివాస్(ఆపరేషన్స్ అండ్ పర్సనల్), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్) జె అల్విన్, జీఎం(కో-ఆర్డినేషన్) ఎం సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అ నంతరం కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనా రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఆయన వెంట సింగరేణి సీఎండీ ఎన్ బలరాం ఉన్నారు.

జైపూర్ ఏసీపీగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

జైపూర్, ఫిబ్రవరి 16: జైపూర్ ఏసీపీగా ఎ వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏసీపీ మోహన్ డీజీపీ కార్యాలయానికి అటాచ్‌గా బదిలీ అయ్యారు. హైదరాబాద్ సిటీ ఏసీపీ డీడీ/సీసీగా పనిచేసిన వెంకటేశ్వర్లు బదిలీపై జైపూర్‌కు వచ్చారు. ఆయన జైపూర్ ఏసీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

చెత్త డంపింగ్ యార్డు పరిశీలన

నస్పూర్, ఫిబ్రవరి 16: నస్పూర్ మున్సిపాలిటీ సీసీసీ లో గల చెత్త డంపింగ్ యార్డును శుక్రవారం మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ సతీష్ పరిశీలించారు. డంపింగ్ యార్డులో తరచుగా మంటలు తలెత్తి దట్టమైన పొగ వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సమాచారం మేరకు నూతనంగా వచ్చిన కమిషనర్ సతీష్ డంపింగ్ యార్డును పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గెల్లు రజిత-మల్లేష్, కౌన్సిలర్లు బండి పద్మ, మడిగె మల్లయ్య, పార్టీ అధ్యక్షుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎస్సార్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ప్రార్థన

నస్పూర్, ఫిబ్రవరి 16: మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావుకు మంత్రి పదవి ఇవ్వాలని శుక్రవారం నస్పూర్ పట్టణంలోని సీసీసీ ఆర్కే-5 కాలనీ బ్యారెక్స్ జామె మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామె మసీద్ అధ్యక్షుడు మహ్మద్ మౌలానా ఆధ్వర్యంలో జామె మసీద్ ఇమామ్ ముఫ్తి మొహమ్మద్ ఇమ్రాన్ ప్రార్థన చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

జైపూర్, ఫిబ్రవరి 16: ఎస్టీపీపీలోని కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంట్రాక్టు అసోసియేషన్ ఎంప్లాయిస్ వేల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్‌యూనియన్ అనుబంధం బీఎంఎస్ ఆలిండియా డిప్యూటీ జనరల్ సెక్రటరీ, కాంట్రాక్టు కార్మికుల బోర్డు చైర్మన్‌సురేంద్రకుమార్‌పాండే, అధ్యక్షుడు యాదగిరి సత్తయ్యలు కోరారు. శుక్రవారం ఎస్టీపీపీలో ఎస్టీపీపీ ఈడీ బసివిరెడ్డి, సింగరేణి అధికారులతో చర్చలు జరిపారు. కాంట్రాక్టు కార్మికుల జీత భత్యాల పెంపు, క్యాంటీన్ సౌకర్యం, అలవెన్స్‌లు, , పీఎఫ్ తదితరసమస్యల గురించి చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, శివ, రాజు యాదవ్, సురేందర్, శ్రీధర్, సుమన్, అంజిరెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

జన్నారం, ఫిబ్రవరి 16: జన్నారం మండలంలోని కలమడుగు, మురిమడుగు, వెంకటాపూర్, టీజీపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి పరిశీలించారు. కేంద్రాల్లోని వసతులు, సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఆయన వెంట ఆర్ఐ భానుచందర్ తదితరులు ఉన్నారు.

19న మండల స్థాయి సైన్స్ పోటీలు

ఏసీసీ, ఫిబ్రవరి 16: జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల్లో 8,9 తరగతి విద్యార్థులకు సోమవారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు డీఈవో యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి మీడియంతో సంబంధం లేకుండా ఇద్దరు విద్యార్థులు పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ప్రతిభ కనబర్చిన 8వ తరగతి నుంచి ఒకరు, 9వ తరగతి నుంచి ఒక్క విద్యార్థిని జిల్లా స్థాయి సైన్స్ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జిల్లా సైన్స్ కేంద్రంలో ఈ నెల 20న జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ నెల 24న రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. వివరాలకు 9701573638, 9849736191 నంబర్లలో సంప్రదించాలని డీఈవో సూచించారు.

క్యాలెండర్ల విడుదల

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: జిల్లాకేంద్రంలో శుక్రవారం నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్లను జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీఓదెలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గీట్ల సుమిత్ పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్తానని చైర్‌పర్సన్ తెలిపారు. కార్యక్రమం లోమాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సంఘం ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, శ్రీనివాస్, రాజు, విజయ్, వెంకటేష్, కవిత, సాధిక్, తారాబాయి పాల్గొన్నారు.

పదో తరగతి ఇంటర్నల్ మార్కుల తనిఖీ



విద్యార్థుల రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

కోటపల్లి, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ, పారుపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం అధికారుల బృందాలు పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను తనిఖీ చేశాయి. కోటపల్లిలో హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, పొగాకు వెంకటేశ్వర్లుతో కూడిన బృందం, పారుపెల్లిలో కృష్ణమూర్తి, ఎస్. సురేందర్, సమ్మయ్యలతో కూడిన బృందాలు విద్యార్థుల అన్ని సబ్జెక్టులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఇంటర్నల్ మార్కులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, హెచ్ఎం లావణ్య, హరిత గుండేటి యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క -సారలమ్మ జాతరకు ఏర్పాట్లు

బెజ్జూరు, ఫిబ్రవరి 16: మండలంలో సమ్మక్క సారల మ్మ జాతర నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. మండలంలోని రేచిని గ్రామ సమీపంలోని తెల్లరాళ్లగుట్ట, సోమిని సమీపంలోని ఎర్రబండ వద్ద ఈ నెల 20 నుంచి మూడు రోజుల పాటు జాతర జరుగనుంది.

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలి

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 16 : మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఒక వ్యక్తి తన ఇంటి సమీపంలోని ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి నిర్మాణం చేస్తున్నాడని, అధికారులు దీన్ని కూల్చివేయాలని గ్రామానికి చెందిన శేషుకుమార్ శుక్రవారం కోరారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

భక్తులతో కిక్కిరిసిన రాజన్న క్షేత్రం

వేములవాడ, ఫిబ్రవరి 16 : దక్షిణ కాశీ వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అశేష భక్తజనంతో కిక్కిరిసిపోయింది. మేడారం సమ్మక్క సారక్క జాతర నేపథ్యంలో రాజరాజేశ్వరస్వామివారికి తొలి మొక్కులు చెల్లించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వేలాది మంది భక్తులు తమ ఇష్ట దైవమైన రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తొలుత ఆలయ కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించిన భక్తులు ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. శుక్రవారం సందర్భంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి మహా మండపంలో రుద్రాభిషేకం అన్న పూజ తదితర ఆర్జిత సేవలను రద్దు చేశారు. దీంతో క్యూ లైన్‌లు వేగంగా కదిలి భక్తులకు స్వామివారి దర్శనం కలిగే అవకాశం లభించింది. అనుబంధ ఆలయమైన బద్ది పోచమ్మ ఆలయంలోనూ భక్తుల రద్దీ కొనసాగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని బోనం సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

రాజన్న సేవలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్

వేములవాడ, ఫిబ్రవరి 16: వేములవాడ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం, ఆలయ సూపరింటెండెంట్ బి.తిరుపతి రావు, ప్రొటోకాల్ విభాగం సూపరింటెండెంట్ సిరిగిరి శ్రీరాములు ప్రసాదం అందజేశారు. అంతకుముందు రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం వేములవాడకు వచ్చిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, యువజన విభాగం నాయకుడు వెంగళ శ్రీకాంత్ గౌడ్, యామ తిరుపతి, పోతు అనిల్, విజయ్ యాదవ్, శ్రీధర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

నకిలీ ధ్రువపత్రాల కేసులో పోలీసు కస్టడీకి నిందితులు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 16: వివాదంలో ఉన్న భూమికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి విక్రయం పేరిట కోటి 37 లక్షలు వసూలు చేసిన కేసులో అరెస్టు అయి జైలులో రిమాండ్‌లో ఉన్న ముగ్గురు నిందితులను కొత్తపల్లి పోలీసులు శుక్రవారం కస్టడీకి తీసుకున్నారు. కరీంనగర్ శివారులోని రేకుర్తిలో వివాదంలో ఉన్న భూమిని నకిలీ పత్రాలతో వేములవాడకు చెందిన గునుకుల రాజిరెడ్డి అనే వ్యక్తికి విక్రయించి అతని వద్ద కోట 37 లక్షలు కాజేసినట్లు బాధితుడు ఫిర్యాదుతో ఈ నెల 9న 17వ డివిజన్ కార్పొరేటర్ భర్త కోల ప్రశాంత్, 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త సుధగోని కృష్ణగౌడ్, మరో వ్యక్తి ఏలేటి భరత్‌రెడ్డిలపై కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అప్పటి నుంచి జైలులో ఉన్న ముగ్గురు నిందితులనుంచి మరింత సమాచారం రాబట్టేందుకు పోలీసులు కస్టడీ పిటిషన్ వేయగా కోర్టు అనుమతించింది. ఈ మేరకు ఒక రోజు కస్టడీకి తీసుకున్నారు. అనంతరం కరీంనగర్ రూరల్ సీఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులు ముగ్గురి ఇళ్లలో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

● ముగిసిన జంగిలి సాగర్ పోలీసు కస్టడీ

మరో వైపున భూకబ్జా, బెదిరింపులకు సంబంధించిన కేసులో అరెస్టు అయి జైలులో ఉన్న కార్పొరేటర్ జంగిలి సాగర్‌ను మరోమారు కొత్తపల్లి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకుని విచారణ అనంతరం శుక్రవారం మళ్లీ జైలుకు తరలించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

సిర్పూర్(టి), ఫిబ్రవరి 16: మండల కేంద్రానికి చెందిన దోని రాజేశ్వర్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను శుక్రవారం ఎస్సై దీకొండ రమేష్ అందజేశారు. పదిహేను రోజుల క్రితం సెల్‌ఫోన్ పొగోట్టుకోగా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్‌తో సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేశారు.

చెక్కు అందజేత

కౌటాల, ఫిబ్రవరి 16: కౌటాల తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గుండాయిపేటకు చెందిన లలితబాయికి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకం కింద రెండులక్షల చెక్కును మేనేజర్ నర్సింహా స్వామి అందజేశారు. లలితాబాయి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినగా పీఎంజెబీవై పథకం కింద రూ.436 కట్టడంతో బీమా చెక్కును అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఏ మనోహర్, అకౌంటెంట్ రాజేష్, క్యాషియర్, గోపి, సీసీ కుసుమ, సీఏ రవి, బ్యాంకు మిత్ర నీరజ తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం

కాసిపేట, ఫిబ్రవరి 16 : కాసిపేట మండల కేంద్రానికి చెందిన కొల్లూరి రాజేశ్వరి మొదటి ప్రయత్నంలోనే ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగం సాధించింది. ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో రాజేశ్వరి ఫిజికల్ డైరెక్టర్‌గా ఉద్యోగం సాధించింది. శుక్రవారం రాజేశ్వరికి అధికారులు నియామక పత్రం అందజేశారు. నిరుపేద కుటుంబానికి రాజేశ్వరి ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు, స్థానికులు, కుటుంబీకులు అభినందించారు.

బాధ్యతల స్వీకరణ

వేమనపల్లి, ఫిబ్రవరి 16 : వేమనపల్లి తహసీల్దార్‌గా కె రమేశ్ శుక్రవారం బాధ్యత లు స్వీకరించారు. జైపూర్‌లో పనిచేసిన రమేశ్ బదిలీపై వేమనపల్లికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సదానందం భీమారంకు బదిలీ అయ్యారు.

వేమనపల్లి ఎంపీడీవోగా దేవేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కుంటాల ఎంపీడీ వోగా పని చేసిన దేవేందర్‌రెడ్డి వేమనపల్లికి బదిలీపై వచ్చారు.

చింతలమానేపల్లి: ఎంపీడీవోగా ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆసిఫాబాద్ నుంచి బదిలీపై వచ్చిన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

పెంచికలపేట: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న గంగా సింగ్ శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో రమేష్ కాగజ్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు.

గుండెపోటుతో కూలీ మృతి

పెంచికలపేట, ఫిబ్రవరి 16: మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ ఈశ్వర్(47) గుండెపోటోతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈశ్వర్ గురువారం రోజూవారీగా ఉపాధి హామీ పనులకు వెళ్లాడు. అక్కడ అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తోటి కూలీలు ఇంటికి పంపించగా కుటుంబ సభ్యులు వెంటనే కాగజ్‌నగర్ ఆసుపత్రికి అక్కడినుంచి కరీంనగర్‌కు తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు.

దూషించిన కేసులో ముగ్గురికి జరిమానా

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16: ఒకరిని దూషించిన కేసులో ముగ్గురికి రూ.1000 చొప్పున జరిమానా విధిస్తూ మంచిర్యాల మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉపనిషద్వని తీర్పు చెప్పినట్లు శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీరాంపూర్‌లోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన వేల్పుల రాజశేఖర్‌ను ఇంటి సమీపంలోని చుంచు రమేశ్, చుంచు పుష్పలత, అక్కల స్వరూప దూషించారని బాధితుడు 2016లో ఫిర్యాదు చేశాడు. ఆ కేసులో పోలీసులు సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువుకావడంతో చుంచు రమేష్, చుంచు పుష్పలత, అక్కల స్వరూపకు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై వివరించారు.

ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య


ఏటకారి బాపు(ఫైల్)

భీమిని, ఫిబ్రవరి 16: రెండు రోజుల కిందట అదృశ్యమైన మండలంలోని బిట్టూరుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి ఏటకారి బాపు (65) అనే వృద్ధుడు ఉరేసుకొని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం.. బాపు మద్యం మత్తులో ఇంటి నుంచి ఈ నెల 14 న వెళ్లిపోయాడు. రెండు రోజులుగా కుటుంబీకులు చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా శుక్ర వారం మేకల కాపరులు బాపు తన చేను వద్దనే చెట్టుకు ఉరివేసున్నాడని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

సమ్మక్కకు ఎత్తు బంగారం


బెల్లం బుట్టలతో తరలివెళ్తున్న భక్తులు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 16: సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్నందున వనదేవ తలకు శుక్రవారం భక్తులు ఎత్తు బంగారం సమర్పించుకున్నారు. బుధ, శుక్ర, ఆది వారాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఎత్తు బంగారం తూకం వేసుకుంటున్నారు. జాత రకు నాలుగు రోజులు మాత్రమే ఉండడంతో అమ్మవార్ల మొక్కులు చెల్లించుకుం టున్నారు. దీంతో మార్కెట్‌లో సందడి నెలకొంది

ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

వేమనపల్లి, ఫిబ్రవరి 16: రాబోయే డీఎస్సీలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం అనుమతించిన 1,523 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వేమనపల్లి మండలానికి చెందిన ఓయూ జేఏసీ నాయకుడు దుర్గం మల్లేష్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిసి వినతి పత్రం అందించగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు మల్లేష్ తెలిపారు కార్యక్రమంలో గణేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మాల భవన్ ఏర్పాటు చేయాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16: హైదరాబాద్‌లో మాల భవన్ ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి, రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ శుక్రవారం హైదరాబాద్‌లో వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోను ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపువద్దని విన్నవించారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి రైతుల పొట్ట కొట్టిందని, దీన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, యాదగిరి, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

దంపతుల హత్య కేసులో నలుగురి అరెస్ట్


నిందితులను అరెస్ట్ చూపుతున్న సీఐ, ఎస్సై

వాంకిడి, ఫిబ్రవరి 16: మండలంలోని ఖమానలో గురువారం డెంగ్రె దస్రు, డెంగ్రె భైనాబాయిని గొడ్డలితో నరికి చంపిన మృతుడి అన్న డెంగ్రె పత్రు(52) అతని కొడుకులు డెంగ్రె తిరుపతి (24) డెంగ్రె సాయి(21) కూతురు మాయా(36)ను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్ తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు. వాంకిడి మండలంలోని ఖమన గ్రామానికి చెందిన డెంగ్రె పత్రు, డెంగ్రె పొచ్చు, డెంగ్రె దస్రు ముగ్గురు అన్నదమ్ములు. వీరు వారసత్వంగా వచ్చిన భూమిని కొంతకాలం క్రితం పంచుకున్నారు. వీరిలో డెంగ్రె పత్రు, డెంగ్రె దస్రు భూములు పక్క పక్కనే ఆనుకొని ఉన్నాయి. భూముల సరిహద్దు విషయంలో వీరి మధ్య తరుచూ గొడవలు జరిగేవి. గురువారం సైతం డెంగ్రె భైనాబాయికి డెంగ్రె పత్రుతో గొడవ జరిగింది. దీంతో ఎలాగైనా వీరిని హత్యచేయాలని పత్రు పథకం పన్నాడు. భైనాబాయి, ఆమె కూతురు సవిత వారి భూమి సమీపంలో పత్తి ఏరుతుండగా పత్రు, అతని కుమారులు తిరుపతి, సాయి, కూతురు మాయా గొడ్డలి, కర్రలతో భైనాబాయిపై దాడిచేసి నరికి హత్యచేశారు. ఆమె కూతురు సవిత తన తల్లిని చంపవద్దని ప్రాధేయపడింది. అడ్డు వస్తే నిన్ను కూడా చంపేస్తామని బెదిరించడంతో ఆమె పారిపోయింది. అంతటితో ఆగకుండా అర కిలోమీటర్ దూరంలో మరోచేనులో పత్తి ఏరుతున్న డెంగ్రె దస్రు వద్దకు వెళ్లి అతడిని కూడా గొడ్డలితో నరికి హత్యచేశారు. దంపతుల హత్యకు కారకులైన నలుగురిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. సమావేశంలో ఏఎస్సై పోశెట్టి, హెడ్ కానిస్టేబుల్ గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

రెబ్బెన, ఫిబ్రవరి 16: బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవాసమితి ద్వారా సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో సిబ్బంది వివిధ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగరేణి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు


సంప్రదాయ నృత్యాలు చేస్తున్న గ్రామస్థులు

కౌటాల, ఫిబ్రవరి 16: మండలంలోని శిర్షా గ్రామ బీరప్పస్వామి ఆలయంలో శుక్రవారం గ్రామస్థులు పోచమ్మబోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం లగ్గంబోనాలు, ఆదివారం లగ్గంపట్నాలు, తలంబ్రాలు, గొర్రెలమందపై సారుగు వేయడం, మంగళవారం నాగవెల్లి తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. శనివారం ముగింపుసందర్భంగా బీరప్పకల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలి

- ఐక్య కార్మిక సంఘాల నాయకులు
- జిల్లా వ్యాప్తంగా నిరసనలు


బెల్లంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 16: సామాన్య కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు చెల్లించాలని ఐక్య కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు కార్మిక సంఘాలు, రైతులతో ప్రదర్శన నిర్వహించి రైల్వేస్టేషన్ ముందు ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలతో కాంట్రాక్టు కార్మికులు, కూలీలు, అసంఘటిత రంగాల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కీం వర్కర్లకు, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లాల్‌కుమార్, రాములు, ఖలీందర్‌అలీఖాన్, పౌలు, శంకర్, మధు, రాయమల్లు, ప్రకాష్, కుమార్, బాపు, కుమారి, బ్రహ్మానందం, రాయమల్లు, అరుణ, రత్నం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్: అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపులో భాగంగా టీఎన్జీవో యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ ఎదుట శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో వివిధ శాఖల ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో ఉద్యోగులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని, ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, ఆదాయపన్ను పరిమితిని 10లక్షలకు పెంచాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ మోతిలాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి రాంమోహన్ రావు, అసోసియేట్ అధ్యక్షుడు సీపతి బాపు, ఉపాధ్యక్షులు తంగల్లపల్లి తిరుపతి, కెజియా రాణి, రామ్ కుమార్‌లతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

దండేపల్లి: దేశ వ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్మికులు అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం మండల అధ్య క్షురాలు ప్రసన్న, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులు,అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటుచేయాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, భానుమతి, రమణ, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం చెన్నూరులోని రావి చెట్టు నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.


మంచిర్యాలలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందనానరు. కార్యక్రమంలో నాయకులు చందు, రవి, గోపినాథ్, శంకర్, చందు, సుమతి, కుమార్,మారన్న, నాగేష్, రాజేశ్వరి, సమ్మక్క,మధుకర్, నాగజ్యోతి, రేణుక, చంద్రయ్య,రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: ఐసీడీఎస్, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన , ఆశా తదితర ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కోటపల్లిలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కామెర రవి, ఎస్ఎఫ్ఐ నాయకుడు అనిల్, మహిళ సంఘం నాయకులు లక్ష్మీ,సుభద్ర, రాజేశ్వరి, శంకరమ్మ , ఆశా కార్యకర్తలు బారతి, శారద, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

జన్నారం: గ్రామీణ భారత్ బంద్ సమ్మెలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరాస్తవరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో అశోక్, జయ, ప్రమీల, రాజన్న, బుచ్చయ్య, లక్ష్మణ్, లక్ష్మీకాంతం, నరసయ్య, రాజమౌళి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

భీమారం: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటో డ్రైవర్లు సమ్మెలో పాల్గొన్నారు. అన్ని గ్రామాలకు చెందిన ఆటోలు నడవలేదు.

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు


ఆసిఫాబాద్‌లో రాస్తారోకో చేస్తున్న వామనపక్ష నాయకులు


వాంకిడిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు


చింతలమానేపల్లిలో ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు


బెజ్జూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా, అంబేద్కర్‌చౌక్‌లో ర్యాలీ, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయాసంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక, కర్షకవ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. కేంద్రం తీసుకువచ్చిన హిట్‌అండ్‌రన్ చట్టాన్ని వెంటనేరద్దు చేయాలన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్కీంవర్కర్లను పర్మినెంట్ చేయాలని, రెండో ఏఎన్ఎంలను, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, రాజేందర్, చాంద్‌పాషా, తిరుపతి, దివాకర్, శంకర్, చిరంజీవి, శ్రీకాంత్, స్వామి, దినకర్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: వాంకిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు, మధ్యాహ్నభోజన కార్మికులు, ఆశావర్కర్లు ధర్నానిర్వహించారు. పలు డిమాండ్లతో కూడినవినతిపత్రాన్నితహసీల్దార్‌కు అందజేశారు.

చింతలమానేపల్లి: పనికితగినవేతనం చెల్లించాలని సీఐటీయూ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

బెజ్జూరు: కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని వివిధ శాఖల కార్మికులు డిమాండ్ చేశారు. బెజ్జూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుటధర్నా చేసి తహసీల్దార్ భూమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దుర్గాదేవి, సత్యశ్రీ, స్వప్న, తిరుప తమ్మ, రమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి): మండలంలోని వెంపల్లి జీపీలోని కోలాం గూడలో శుక్రవారం అఖిలభారత రైతుకూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా నాయకుడు పోశన్న మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతులపై కక్షసాధిస్తోం దని నిరసన చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్, గంగుబాయి, భీంబాయి తదితరులు ఉన్నారు.

చింతలమానేపల్లి: ఆటోయూనియన్ కార్మికులు శుక్ర వారం మండలకేంద్రంలోని శివాజీచౌరస్తా వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండలాధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించి తమ పొట్టకొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డ్రైవర్లు రియాజ్, బాబురావు, నగేష్, తిరుపతి, ఎం తిరుపతి, సల్మాన్, సంతోష్, వెంకటేష్, రహీం పాల్గొన్నారు.

పెంచికలపేట: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజన, ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

కెరమెరి: స్కీంవర్కర్ల వేతనాలు పెంచాలని శుక్రవారం తహసీల్దార్ మునావర్‌షరీఫ్‌కు వినతిపత్రం అందజేశారు. కనీసవేతనం రూ26వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆనంద్, గుణసుందరి, మంజుల, విమలబాయి, అయ్యూబాయి పాల్గొన్నారు.

సిర్పూర్(యు): మండలతహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు సమ్మెచేశారు. ఉద్యోగులకు కనీసవేతనం ఇవ్వాలన్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు, ఆశావర్కర్లు, గ్రామ పంచాయితీ కార్మికులు, ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. జిల్లా నాయకులు ముంజం శ్రీనివాస్, ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేస్తోందన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు త్రివేణి, సభ్యులున్నారు.


పెంచికలపేటలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు


సిర్పూర్(యు)లో ధర్నా చేస్తున్న కార్మికులు



కాగజ్‌నగర్‌లో రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు

ఆందోళన విరమించిన ఆదివాసీలు


ఆందోళన చేస్తున్న ఆదివాసీలు

కాసిపేట, ఫిబ్రవరి 16 : దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని గురువారం ఆందోళన చేపట్టిన ఆదివాసీలు శుక్రవారం విరమించినట్లు కంపెనీ అధికారులు ప్రకటించారు. 40 ఏళ్లుగా ఓరియంట్ కంపెనీ నుంచి వెలువడిన దుమ్ము, ధూళి, బ్లాస్టింగ్‌కు నష్టపోయామని, ఎవరు పట్టించుకోక పోవడంతోనే ఆందోళన చేపట్టమని ఆదివాసీ గిరిజనులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఓరియంట్ యాజమాన్యం ఆందోళనకారుల నుంచి 12 మంది సభ్యులు చర్చలకు రావాలని పిలిచింది. ఓరియంట్ హెచ్ఆర్ జీఎం ఆనంద్‌కులకర్ణితో పాటు గట్రావుపల్లి, తుడుంగూడెం, ఇప్పలగూడెం, సాలెగూడెం, గోండుగూడ గ్రామాల నుంచి 12 మంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. ఓరియంట్ హెచ్ఆర్ జీఎం మా ట్లాడుతూ ఇంత త్వరగా ఉద్యోగావకాశాలు కల్పించలేమని, అర్హులైన వారికి దశల వారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీఇచ్చారు. సున్నపురాయి క్వారీ విస్తరించడంతోనే ఓరియంట్ కంపెనీ మనుగడ కొనసాగుతుందని, కంపెనీ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. దీంతో ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పెంద్రం రాజు, ప్రభాకర్, గణపతి, జైతు, ఓరియంట్ అధికారులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా చేస్తున్న ఒకరి అరెస్టు

తాండూర్, ఫిబ్రవరి 16: తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని శుక్రవారం టాస్క్‌ఫోర్స్‌పోలీసులు పట్టుకున్నారు. చౌటపల్లి పంచాయతీలోని లింగధరిగూడెంకు చెందిన ఓ వ్యక్తి గంజాయి తరలిస్తున్నాడనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో లింగధరిగూడెం నుంచి తాండూర్ వెళ్లే మార్గంలో నిఘా పెట్టారు. అనుమానస్పదంగా వస్తున్న వ్యక్తి కనిపించగా అతన్నితనిఖీ చేయగా 100 గ్రాముల పొడి గంజాయి లభించింది. అతడిని విచా రించగా లింగధరిగూడానికి చెందిన జాడి రుక్మాజీగా అని తెలిసింది. నిందితుడి నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ కోసం తాండూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్సై లచ్చన్న తెలిపారు.

నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావన


సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యేలు వినోద్, వివేక్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 16: అసెంబ్లీ సమావేశాల్లో శుక్రవారం బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రస్తావించారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి గతంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గోదావరి నీరు వచ్చేందని, గత ప్రభుత్వం ఆపివేసి అడా ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా చేసిందని చెప్పారు. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి గోదావరి నీటిని సరఫరా చేయాలని కోరారు. అలాగే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పునర్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో సరైన వైద్యులు, సిబ్బంది లేరని, దీంతో రోగులు ప్రైవేటుఆసుపత్రులకు వెళ్తున్నారని, వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలన్నారు. సమావేశాల అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సమస్యలపై వివరించామని తెలిపారు. ఆయన వెంట చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఉన్నారు.

మందమర్రి టౌన్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన సోదరుడు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రితో చర్చించారు.

కన్నుల పండువగా బాలేశ్వరస్వామి జాతర


జాతరకు పోటెత్తిన భక్త జనం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్దవాగునదీ తీరాన కొలువుదీరిన శ్రీబాలేశ్వరస్వామి జాతర శుక్రవారం కన్నులపండువగా జరిగింది. రథసప్తమిని పురస్కరించుకుని ఉదయం నుంచి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీధర్‌శర్మ, అజయ్‌శర్మ, బాలేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఉదయంనుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం స్వామివారి విగ్రహాన్ని ఊరేగించి రథంపై ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులందరూ రథోత్సవంలో పాల్గొన్నారు. ఈజాతరకు జిల్లాలోని పలు మండలాలతోపాటు మహారాష్ట్ర నుంచి సైతం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తుల తాకిడితో పెద్దవాగు నదితీరం భక్త జనసంద్రంగా మారింది. ఆసిఫాబాద్ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావుతోపాటు పలువురు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సీఐ సతీష్ పోలీసుబందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్లు చిలూవేరివెంకన్న, గందంశ్రీనివాస్, సింగాడే అశోక్, జీవన్,ఆలయకమిటీసభ్యులున్నారు.


రథాన్ని లాగుతున్న భక్తులు



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో

వాంకిడి, ఫిబ్రవరి 16: మండలంలోని బంబార వాంకిడి పోలింగ్ కేంద్రాలను శుక్రవారం ఆర్డీవో లోకేష్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై తహసీల్దార్ రోహిత్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడాలని సూచించారు. బంబార ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల బోధనపై ఆరాతీసి గణితంలో వివిధ ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో ఉత్తమఫలితాలు సాధించేలా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: సిబ్బంది సమస్యల పరిష్కారానికి పోలీసుశాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుం దని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో స్పెషల్‌పార్టీ పోలీసు సిబ్బందితో దర్బార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. బాధ్యతతో విధులను నిర్వహిస్తు ప్రజలకు సేవలందించాలన్నారు. వృత్తినిర్వహణలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. మానసికంగా, శారీకంగా ధ్రుడంగా ఉండాలన్నారు. ఇందుకోసం నిత్యం వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటా మన్నారు. సమావేశంలో డీఎస్పీ సదయ్య, సీఐలు రాణా ప్రతాప్, రమేష్, సతీష్, ఆర్ఐ పెద్దన్న సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ సమ్మేళనానికి ఆహ్వానం



ఆత్రం మోతీరాం కోట్నాక సాయికుమార్

వాంకిడి, ఫిబ్రవరి 16: మండలానికి చెందిన యువకవులు ఆత్రం మోతీరాం, కోట్నాక సాయికుమార్‌కు కేంద్ర సాహిత్య అకాడమి నుంచి ఆహ్వానాలు అందాయి. ఈనెల21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర సాహిత్య అకాడమి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఆంధ్రాలొయోల కళాశాలలో నిర్వహించే అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంలో ఆదివాసీ మౌఖిక జానపద సాహిత్యంతో పాటు తమ మాతృభాషలైన కోలామీ, గోండిభాషలో కవితపఠనం చేయనున్నట్లు తెలిపారు. ఆహ్వానం అందుకున్న కవులను గోపగాని రవీందర్, మనోహర్, భీంరావు, బంకట్‌లాల్, ఇందల్ సింగ్ అభినందించారు.

జిల్లా రవాణాశాఖాధికారిగా రాంచందర్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీటీవో

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: జిల్లా రవాణా శాఖాధికారిగా రామచందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన గంధంలక్ష్మి వరంగల్‌కు బదిలీకాగా హైదరాబాద్‌లో పని చేస్తున్న రామచందర్‌ను జిల్లాకు బదిలీచేశారు. ఏవో అరుణబాయి, ఎంవీఐలు సంతోష్, శ్రీకాంత్, చక్రవర్తి, సిబ్బంది వినీల్, రజిత, సంతోష్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీటీవో కలెక్టర్ హేమంత్ బోర్కడేను, ఎస్పీ సురేష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

టీఎస్ఆర్టీసీ ద్వారా మేడారం ప్రసాదం

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 16: మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు వెళ్లలేని జిల్లాలోని పట్టణ, పరిసర ప్రాంతాల భక్తులకు టీఆర్ఎస్ఆర్టీసీ కార్గోద్వారా ప్రసాదం (బంగారం) బుక్‌చేసుకునే అవకాశం కల్పించిందని మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఈనెల25తేదీవరకు బుక్‌చేసుకునే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు 9154298534నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

డీపీఆర్వోగా సంపత్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: జిల్లాపౌరసంబంధాల అధికారి(డీపీఆర్వో)గా శుక్రవారం సంపత్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీపీఆర్వోగా పనిచేసిన కృష్ణమూర్తి మంచిర్యాలకు బదిలీకాగా మంచిర్యాలలో పనిచేస్తున్న సంపత్‌కుమార్ ఆసిఫాబాద్‌కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు ఆయనను టీయూడబ్ల్యూజే ఐజేయూ నాయకులు రెహమాన్,ప్రకాష్‌గౌడ్,కృష్ణంరాజు,సతీష్,శ్రీనివాస్,వినయ్ సన్మానించారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

సిర్పూర్(టి), ఫిబ్రవరి 16: మండల కేంద్రానికి చెందిన కురగాయల వ్యాపారి దుర్గం నేతాజీ(55) ఆరురోజులుగా కనిపించడం లేదని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఈనెల 10న రాత్రి 10గంటల ప్రాంతంలో బయటికి వెళ్లి వస్తానని అదృశ్యమైనట్లు అతని కుమా రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



పాఠ్యాంశాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు

ఉత్తమ ఫలితాల సాధన కోసం ప్రత్యేక తరగతులు

ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు డెయిలీ స్లిప్‌టెస్టులు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకదృష్టి



ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

'పది'కి పక్కా ప్రణాళిక

బెజ్జూరు, ఫిబ్రవరి 16: పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు. వారి బంగారు భవిష్యత్తుకు దశ, దిశను నిర్దేశం జరిగేది ఇక్కడే. పదో తరగతిలో ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారుబాట పడు తుంద న్నది అందరికీ తెలిసిందే. కానీ విద్యార్థుల జీవితంలో ఎంతో విలువైన పదోతరగతిలో ఉత్తమఫలితాలు సాధించడం అంటే అనుకున్నంత సులువు కాదు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ ఆశ్రమపాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేకతరగతులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉన్నతస్థాయి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాలల ఉపాధ్యా యులు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారు.

ప్రణాళికను పాటిస్తే ఉత్తమ ఫలితాలు..

జిల్లాలో 46ప్రభుత్వ ఆశ్రమ గిరిజన పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 14బాలికల పాఠశాలలు ఉన్నాయి. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు 1168మంది ఉన్నారు. పదోతరగతి విద్యార్థులకు 20 మార్కులు ఇంటర్నల్ కాగా, 80మార్కులకు రాతపరీక్షలు ఉంటాయి. సీసీఈ ప్రశ్నావళి విధానంతో పదో తరగతి పరీక్షలు నిర్వహి స్తు న్నందున వీటిని దృష్టిలో పెట్టుకొని ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమపాఠశాలల్లో ఉదయం, రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వందశాతం ఫలితాలే ధ్యేయంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. మార్చి 18నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే విద్యార్థులకు ప్రత్యేకతరగతులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం విద్యార్థులకు ప్రతిరోజు డెయిలీ స్లిప్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధన కోసం ఉపాధ్యాయులు రాత్రి వేళలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు నిత్యం వారిచే సాధన చేయిస్తున్నారు.

సమష్టి కృషితో ఫలితాల సాధన కోసం కృషి..

మారుబాయి, హెచ్ఎం, గిరిజన పాఠశాల, బెజ్జూరు



ఈసారి పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యా యులంతా సమష్టి కృషితో పనిచేస్తున్నాం. విద్యార్థులకు ప్రతి రోజు స్లిప్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నాం. ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఇందుకోసం ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించి బోధన చేయిస్తున్నాం. వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేస్తాం.

ఏబీసీడీలుగా విభజన..

జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులను ఏబీసీడీలుగా విభజించి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని వేరుగా ఏర్పాటు చేసి ప్రత్యేకతరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో గ్రూపులుగా విభజించి వారితో సాధన చేయించి ముందు వరుసలోకి వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. వంద శాతం యాక్షన్‌ప్లాన్ అమలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠ శాలలకు దీటుగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కృషిచేస్తున్నారు. గతేడాది ఆశ్రమ పాఠశాలల్లో కొంతమేర ఫలితాల శాతం తగ్గడంతో ఈసారి గతేడాది ఫలితాలు పునరావృతం కాకుండా పటిష్ఠంగా చర్యలు తీసుకుంటున్నారు. సెలవు దినాల్లోనూ విద్యార్థులను ఇంటికి పంపకుండా పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

అధికారులు పూర్తి వివరాలు సమర్పించాలి:కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 16: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వశాఖల అధికారులు తమశాఖల సిబ్బంది పూర్తి వివరాలను సమర్పించాలని కలెక్టర్ హేమంత్ బొర్కడే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వివరాలను ఆయాశాఖల అధికారులు త్వరగా అందించాలన్నారు. ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల కొరకు ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను ఎన్ఐసీ సిబ్బందికి సమర్పించాలన్నారు. ఉద్యోగం చేసే ప్రదేశం, జిల్లా, సొంత నివాస ప్రాంతం, ఎపిక్‌కార్డు నంబరు ఇతర వివరాలతో కూడినజాబితాను పంపించాలన్నారు. శాఖలవారీగా జిల్లాలో పనిచేసే ప్రతి అధికారి, సిబ్బందివివరాలను పంపించాలని తెలిపారు. రెగ్యులర్, ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది రిమార్కులతో పంపించాలన్నారు. రేపటిలోగా సిబ్బంది పూర్తివివరాలను ఎన్ఐసీ ఇన్‌చార్జీలు శ్రీనివాస్, శ్రీకాంత్‌కు అందజేయాలని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ దీపక్‌తివారితో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, గ్రామీణ ఉపాధిహామీ అధికారులతో సీసీరోడ్ల నిర్మాణపనుల పురోగతిపై సమీక్షసమావేశం నిర్వహించారు.

విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది విధులపట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్‌లు దీపక్‌తివారి, దాసరి వేణుతో కలిసి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించే తహసీల్దార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తులు స్వీకరించే తహసీల్దార్‌లు, సిబ్బంది విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

సంబంధిత అధికారులు, సిబ్బంది మాత్రమే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. హోమ్ ఓటింగ్ సర్వీస్‌ఓటర్లు, ఎన్నికలలో విధులు నిర్వహించే సిబ్బంది నుంచి ఫారం 12ఎ, 12బి, 12డీ ద్వారా దరఖా స్తులు స్వీకరించాలని తెలిపారు. దరఖా స్తులలో పొందుపరిచిన సమాచారాన్ని ఓటరు జాబితాలో పీబీ అని మార్క్ చేయాలని, కౌంటర్ ఫైల్స్‌ను జాగ్రత్తగా భద్రపర్చాలని, ప్రతి రోజు పోస్టల్ బ్యాలెట్ కొరకు వచ్చిన దరఖాస్తులను రోజు వారీగా వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవోలు లోకేశ్వర్‌రావు, సురేష్, తహసీల్దార్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన కొలాంలకు పీవీటీజీ సర్టిఫికేట్ ఇవ్వాలి



గ్రామాల్లో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

సిర్పూర్(టి), ఫిబ్రవరి 16: ప్రధానమంత్రి జన్‌మన్‌లో భాగంగా అర్హులైన కొలాంలకు పీవీటీజీ కులం సర్టిఫికేట్లు తక్షణమే ఇవ్వాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శుక్రవారం మండలంలోని చీలపల్లి జీపీలోని పూసుగూడ, మెట్‌పల్లి తదితర కోలాం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎం జన్‌మన్ పథకంకింద అర్హులైనవారికి వారి కులం సర్టిఫికేట్లు ఇవ్వాలని తహసీల్దార్ శ్రీనివాస్, డీటీడీవో రమాదేవి, ఏటీడీవో ఖమర్‌హుస్సేన్‌ను ఆదేశించారు. ఇదే క్రమంలో కోలాంగూడలో రానున్న వేసవిని దృష్టిలోపెట్టుకుని రక్షితమంచినీరు, పాఠశాలలు, నివాసస్థలాలు, వారి అభ్యున్నతిపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. అనంతరం పార్లమెంట్‌ఎన్నికల్లో భాగంగా పూసుగూడలోని పోలింగ్‌కేంద్రాన్ని సందర్శించి గ్రామకార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో కృష్ణమూర్తిని ఆదేశించారు. ప్రత్యేకాధికారులు అభివృద్ధి పనులు, నర్సరీలపై దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట గిరిజనులు ఉన్నారు.

అసైన్డ్ భూముల్లో వెంచర్లపై ఆర్ఎస్పీ ఫిర్యాదు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 16: కాగజ్‌నగర్ ఈసుగాం శివమల్లన్న ఆలయసమీపంలోని సర్వేనం.190లో చేపడుతున్న వెంచర్‌పై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జిల్లాఅధికారులకు ఫిర్యాదుచేశారు. సాగు చేసుకోవాల్సిన భూముల్లో వెంచర్‌వేయటంపై మండిపడ్డారు. రెవిన్యూ అధికారుల కనుసన్నుల్లోనే ఈ దందా జరుగుతోందన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఏజెన్సీ ఏరియాలో ఇలాంటి దందాను ఆపేయాలన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అసైన్డ్ భూములను లేఅవుట్లుగా మార్చిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ప్రవీణ్‌కుమార్‌ను కలిసిన నాయకులు



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

బీఎస్పీ రాష్ట్రఅధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను శుక్రవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీఎంలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలు నిర్వహించేలా కార్మికశాఖ అధికారులకు, మంత్రుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు నాగేశ్వర్‌రావు, అంబాల ఓదెలు, ముంజం ఆనంద్ కుమార్, రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను వదిలిపెట్టాలి

ఆసిఫాబాద్/వాంకిడి, ఫిబ్రవరి 16: జిల్లాకేంద్రంలోని పీటీజీ బాలుర పాఠశాలలో, వాంకిడిలోని గిరిజన బాలికలఆశ్రమ పాఠశాలలో శుక్రవారం విజ్ఞానదర్శిని ఆధ్వర్యంలో విద్యార్థులకు విజ్ఞానయానం అనేపేరుతో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలంతా మూఢనమ్మకాలను వీడి విజ్ఞానం వైపు ప్రయాణించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు శోభారాణి, మహ్మద్ అలీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం మానుకోవాలి

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 16: మండలంలోనికొందరునాయకులు ఆటోడ్రైవర్లను రెచ్చగొట్టి వారితో కాంగ్రెస్‌పార్టీపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, వెంకన్న, ప్రవీణ్, రామయ్య, రాజు, తపన్ మండల్, అంకులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

కెరమెరి, ఫిబ్రవరి 16: వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉపాధిహామీలో లేబర్‌ల సంఖ్యను పెంచాలన్నారు. సమావేశంలో ఎంపీవో అంజద్‌పాషా ఉన్నారు.



మా సింగరేణి డబ్బు మా ఏరియాకే చెందాలి

● అసెంబ్లీలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16: హైదరాబాద్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సింగరేణిఏరియా వాసుల గురించి తన గళమెత్తారు. "సింగరేణివ్యాప్తంగా ఉన్న గనుల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గులో 24శాతం శ్రీరాంపూర్‌ఏరియా నుంచే వస్తోంది, కానీ ఆడబ్బును మాత్రం వేరేఏరియాల అభివృద్ధికి కేటాయిస్తున్నారు. దీనివల్ల ఈప్రాంత ప్రజలు నష్టపోతున్నారు. వచ్చే2,3 సంవత్సరాల్లో ఆడబ్బును అందిస్తే మాఏరియాను అభివృద్ధి చేసుకుంటాం. ఆయా గ్రామాల యువతను కాదని, గతంలో నాన్‌లోకల్ వారికి ఉద్యోగాలు ఇచ్చారు. ఇక నుంచైనా ఓసీపీలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలి" అని ఆయన అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తెలిపిన సమస్యలు నోట్ చేసుకున్నామని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, సింగరేణి మినరల్ ఫండ్ నుంచి డబ్బులు కేటాయించి శ్మశానవాటికలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

స్కిల్ డెవలప్మెంట్ పనులను పరిశీలించిన జీఎం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 16: పట్టణంలోని సింగరేణి సిమ్టార్ కార్యాలయంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం మందమర్రి జీఎంమనోహర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారంనుంచే అర్హతగలవారు దరఖాస్తు చేసుకోవాలనితెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఈఅండ్ఎండీ నాగరాజు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కొత్త గనులు కేటాయించాలి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 16: సింగరేణిలో అధికశాతం గనులు మూతపడుతున్నాయని, కొత్తగనులు కేటాయించాలని శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో కేంద్ర బొగ్గుగనులశాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనాకు ఐఎన్‌టీయూసీ సెక్రెటరీజనరల్ జనక్‌ప్రసాద్ వినతిపత్రం అందించారు. కొత్తగనులు కేటాయించడం ద్వారా సంస్థనుకాపాడడంతో 40వేలమంది కుటుంబాలను రక్షించినవారవుతారన్నారు. 2030నాటికి సింగరేణిలో చాలా గనులు మూతపడే పరిస్థితిలో ఉన్నాయన్నారు. కొత్త గనులను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి కేంద్ర బొగ్గు గనుల శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు జనక్‌ప్రసాద్ తెలిపారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16: సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ముక్కిడి పోచమ్మ గుడి వద్ద జాతరకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జాతరను వైభవంగా నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగవద్దని సూచించారు.

ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించొద్దు



సీసీసీ కార్నర్‌లో ఆందోళన చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు



మందమర్రిలో అంబేద్కర్‌చౌరస్తా వద్ద రాస్తారోకో చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 16 : కేంద్ర ప్రభుత్వం బొగ్గు, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయవద్దని ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు పేర్కొన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీసీసీ కార్నర్‌లో శుక్రవారం రాస్తారోకో చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీ యూసీ ఉపప్రధానకార్యదర్శులు కె వీర భద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, తదితరులు పాల్గొన్నారు.

● కేంద్రప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. సమ్మెలో భాగంగా సీఐటీయూ కార్యాలయం నుంచి శ్రీరాంపూర్ బస్టాండ్ వద్దకు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మ తగులబెట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, గుల్ల బాలాజీ, వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, మహేందర్, రమేష్, లింగన్న పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షకవ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గుర్తింపుసంఘం ఏఐటీయూసీ నాయకులు పట్టణంలోని కోల్‌బెల్ట్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించి కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. రోడ్డుపై బైఠాయించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపుసంఘం బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బీమనాథుని సుదర్శన్ ఏఐటీయూసీ దాని అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

● దేశవ్యాప్త సమ్మె మందమర్రిలో విజయవంతం అయిందని సీఐటీయూ బ్రాంచికార్యదర్శి ఎస్ వెంకటస్వామి, అల్లిరాజేందర్ పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో 62శాతం ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడం గొప్ప విషయమన్నారు. సమ్మెలో పాల్గొన్న కార్మికవర్గానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

జైపూర్: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం జైపూర్‌లోని ఎస్టీపీపీలో కార్మికులు సమ్మెచేశారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధానకార్యదర్శి విక్రమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టుకార్మికులను పర్మినెంటు చేయాలని, హైపవర్‌కమిటీ వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో సాయికృష్ణారెడ్డి, చిప్పకుర్తి సంపత్, ఎలుక రమేష్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

కాసిపేట: ఏఐటీయూసీ నాయకులు సోమగూడెం చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్‌ఇన్‌చార్జీ చిప్పనర్సయ్య, కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ కాంట్రాక్టుకార్మికులకు వేతనాలు పెంచాలని, పర్మినెంటు చేయాలని, అసంఘటితరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుపతిగౌడ్, పోశం,రమేష్, లక్ష్మీనారాయణ, రాజేందర్, నరేందర్, రఘురాం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: బొగ్గుబ్లాక్‌ల వేలం ప్రక్రియను సింగరేణికి కేటాయించాలని ఏఐటీయూసీ రీజియన్ అధ్య క్షుడు బోగే ఉపేందర్ అన్నారు. శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కార్మికరంగానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. భారత్ బంద్ విజయవంతం చేయటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నర్సయ్య, ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ అధ్యక్షుడు అరికిల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.